క్లుప్తంగా

వైల్డ్‌లైఫ్ కార్యాలయంలో ఇద్దరికి కరోనా

పాల్వంచరూరల్: పాల్వంచలోని వన్యమృగాల సంరక్షణ విభాగం డివిజన్ కార్యాలయంలో ఇద్దరు ఉద్యోగులకు కరోనా సోకింది. వైల్డ్‌లైఫ్ యానంబైన్ రేంజర్ వి.శ్రీనివాసరావు, డిప్యూటీ రేంజ్ ఆఫీసర్ హారికకు కరోనా సోకినట్లు తెలుస్తుండగా, వారు కార్యాలయానికి వచ్చి వెళ్లారు. ప్రస్తుతం వారు క్వారంటైన్‌లో ఉండగా, మిగతా ఉద్యోగులు రెండురోజులుగా మాస్కులు ధరించి విధులకు హాజరవుతున్నారు.

నైపుణ్యాల పెంపునకు వేసవి శిక్షణ శిబిరాలు

ఇల్లెందు: గురుకులాల్లో చదువుతున్న విద్యార్థులు నైపుణ్యాభివృద్ధికి అన్ని రంగాల్లో రాణించాలని గురుకులాల్లో వేసవి ప్రత్యేక శిబిరాలు ఏర్పాటు చేస్తున్నట్లు సుదిమళ్ల గురుకుల పాఠశాల, కళాశాల ప్రిన్సిపాల్ బి.అరుణకుమారీ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఐటీడీఏ పీఓ గౌతమ్ పోట్రు ఆదేశాల ప్రకారం ఏపీఓ డేవిడ్‌రాజ్ సూచనలతో ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. రీజియన్‌లో నాలుగు గురుకుల పాఠశాలల్లో వంద మంది, సోషల్ వెల్ఫేర్ నుంచి 75 మంది, మైనార్టీ గురుకులాల నుంచి 25 మందితో ప్రత్యేక శిబిరాలు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు.

భవన నిర్మాణ కార్మికులకు సౌకర్యాలు కల్పించాలి

జూలూరుపాడు: భవన నిర్మాణ కార్మికులకు సౌకర్యాలు కల్పించాలని, ప్రోత్సాహకాలు, పరిహారాలను పెంచాలని జాతీయ మహాసభలలో ముసాయిదా చర్చలో సవరణలను చేర్చినట్లు తెలంగాణ ప్రగతిశీల భవన, ఇతర నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వై.గోపాల్‌రావు తెలిపారు. గురువారం ఆయన జూలూరుపాడులో విలేకరులతో మాట్లాడుతూ తిరుపతిలో ఈ నెల 16, 17, 18వ తేదీల్లో భారత కార్మిక సంఘాల సమాఖ్య(ఐఎఫ్‌టీయూ) అఖిల భారత మహాసభలు జరిగినట్లు చెప్పారు. ఈ మహాసభలలో పలు అంశాలను ముసాయిదాలో చేర్చడం జరిగిందన్నారు.

‘జీఎస్సార్’ ఆధ్వర్యంలో చలివేంద్రం

సుజాతనగర్: జీఎస్సార్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో స్థానిక ఎస్‌బీఐ సమీపంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ఎస్సై పి.తిరుపతిరావు గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ట్రస్ట్ సభ్యులను ఎస్సై అభినందించారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ మేనేజర్ అంజి, సభ్యులు బోడా హరి, వినోద్, ఆర్‌ఎంపీ వైద్యులు సాంబ, అప్పారావు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి గాయాలు

జూలూరుపాడు: మండలంలోని వినోభానగర్‌లో గురువారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ద్విచక్రవాహనదారుడికి గాయాలయ్యాయి. చంద్రుగొండ మండలం తిప్పనపల్లికి చెందిన అబ్బుల్ రహీం తన బైక్‌పై తల్లాడ వైపు వెళ్తుండగా వినోభానగర్‌లో బీఎస్‌ఎన్‌ఎల్ కేబుల్ పనులు జరుగుతున్న చోట మట్టి కట్టను ఢీకొని కిందపడ్డాడు. ఈ ఘటనలో ఆయన కాలు విరగగా 108లో కొత్తగూడెం ఏరియా ఆస్పత్రికి తరలించారు.

‘కంటివెలుగు’ ప్రారంభం

ఇల్లెందురూరల్: మండలంలోని రేపల్లెవాడ పంచాయతీ పరిధిలో కంటివెలుగు శిబిరాన్ని సర్పంచ్ అలెం కౌసల్య గురువారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ పోటు రవి, కార్యదర్శి మోహన్, గుమస్తా మోహన్ రావు , సిబ్బంది పాల్గొన్నారు.

మల్టీపర్పస్ వర్కర్‌కు నష్టపరిహారం చెల్లించాలి

టేకులపల్లి: విద్యుత్ ప్రమాదంలో తీవ్ర గాయాలపాలై రెండు కాళ్లు పోగొట్టుకున్న మల్టీపర్పస్ వర్కర్ భుక్య వెంకటేశ్‌కు రూ.20 లక్షలు నష్టపరిహారం చెల్లించాలని, ఇంట్లో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని, వైద్య ఖర్చులు మొత్తం ప్రభుత్వమే భరించాలని సీపీఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ మండల కార్యదర్శి కల్తి వెంకటేశ్వర్లు గురువారం ప్రకటనలో డిమాండ్ చేశారు. ఈ నెల 13న ముత్యాలంపాడు క్రాస్‌రోడ్డు వద్ద నిబంధనలకు విరుద్ధంగా సర్పంచ్ వెంకటేశ్‌ని విద్యుత్ స్తంభం ఎక్కించడంతో ఈ ప్రమాదం చోటు చేసుకుందన్నారు. విచారణ జరిపించి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని కోరారు.

సమాజ రక్షణే ధ్యేయం

ఇల్లెందురూరల్: సమాజ రక్షణే ధ్యేయంగా రక్షక శాఖ పనిచేస్తుందని ఏఎస్సై రవి అన్నారు. మండలంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో యాంటీ ర్యాగింగ్, సైబర్ నేరాలు, మాదక ద్రవ్యాల నిరోధం అనే అంశాలపై గురువారం సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తమ చుట్టూ జరిగే విషయాలపైన అప్రమత్తత అవసరమని, అత్యవసరమైన సమయంలో వందకు డయల్ చేసి పోలీసుల సహకారం పొందాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ పోలారపు పద్మ, వైస్ ప్రిన్సిపాల్ బిందుశ్రీ , కిరణ్‌కుమార్, శేఖర్, చెంచురత్నయ్య, సురేంద్రకుమార్, రాజు, సరిత పాల్గొన్నారు.

నిధులు ఉన్నా.. పనులు సున్నా!

- ఇల్లెందు 3వ వార్డులో కొట్టుకుపోయిన కాజ్‌వే
- హైలెవల్ బ్రిడ్జి నిర్మాణానికి రూ.60 లక్షలు మంజూరు
- అయినా మొదలు కాని పనులు
- వచ్చే వర్షాకాలంలోగా పూర్తి చేయకుంటే ఇబ్బందులే..



హైలెవల్ బ్రిడ్జి నిర్మించాల్సిన ఎన్జీవోస్ కాలనీలోని వాగు ఇదే..

ఇల్లెందు: ఇల్లెందు మున్సిపాలిటీ పరిధిలోని మూడో వార్డు ఎన్జీవోస్ కాలనీలో కాజ్‌వే గతేడాది వర్షాకాలంలో కొట్టుకుపోయింది. దీంతో అక్కడ హైలెవల్ బ్రిడ్జి నిర్మాణానికి రూ.60 లక్షల నిధులు కేటాయించినా ఇప్పటికీ పనులు కాలేదు. ఫలితంగా రానున్న వర్షాకాలంలో ఎదురయ్యే సమస్యలు స్థానికులు ఆందోళన చెందుతున్నారు. పట్టణంలోని కొత్త బస్టాండ్ వెనుక ఎన్‌జీఓ కాలనీలోని అలుగు వాగు మీద ఉన్న కాజ్‌వే గతేడాది జూలైలో కురిసిన భారీ వర్షాలకు తెగిపోయింది. దీంతో ఎన్‌జీఓ కాలనీలో చర్చి వైపు ఉన్న గృహాలకు రహదారి సదుపాయం కరువైంది. ఈ మేరకు ఎవరో వస్తారు.. ఏదో చేస్తారని ఎదురు చూడకుండా అక్కడి యువకులు శ్రమదానం చేసి మరమ్మతు చేసుకుని తాత్కాలిక రహదారి ఏర్పాటుచేసుకున్నారు.

నిధులు వచ్చినా...

తెగిపోయిన కాజ్‌వే స్థానంలో హై లెవల్ బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలని ఆ ప్రాంత కౌన్సిలర్, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కొక్కు నాగేశ్వరరావు వినతితో రూ.60లక్షల నిధులు మంజూరయ్యాయి. అయితే, ఎనిమిది నెలల గడిచినా అక్కడ పనులు మాత్రం షురూ కాలేదు. మరో మూడు నెలల్లో వర్షాకాలం రానుంది. అంటే రానున్న మూడు నెలల్లో పనులు పూర్తి చేయకపోతే వర్షాకాలంలో అక్కడి ప్రజలకు రహదారి సమస్య ఎదురుకానుంది. ప్రస్తుతానికి తెగిపోయిన పురాతన కాజ్‌వేపై తాత్కాలిక మరమ్మతులతో రాకపోకలు సాగుతున్నాయి. వర్షాకాలం వస్తే ఈ పరిస్థితి కూడా ఉండదని చెప్పాలి. ఈ మేరకు వచ్చే వర్షాకాలం నాటికి బ్రిడ్జి నిర్మాణం పూర్తి చేయాలని ఆ ప్రాంతానికి చెందిన శంకర్, రాంబాబు, సూర్నబాక పాపయ్య, జీవన్ పాసీ, జాట్, భద్రం, చిరంజీవి, రమేష్ తదితరులు వేడుకుంటున్నారు. ఈ విషయమై ఇంజనీరింగ్ విభాగం అధికారులను అడిగితే ధనలక్ష్మి రైస్ మిల్ వద్ద బ్రిడ్జికి మంజూరైన నిధులను ఎన్‌జీఓ కాలనీలోని బ్రిడ్జికి మార్చామని..డిజైన్ మారిన క్రమంలో అనుమతి రావాల్సి ఉందని చెబుతున్నారు. ఇవన్నీ జరిగే సరికి వర్షాకాలం ముంచుకొస్తే తమ పరిస్థితి ఏమిటని స్థానికులు ఆందోళన చెందుతున్నారు.

మేమే మరమ్మతు చేసుకున్నాం...



అనేక ఏళ్లుగా అలుగు వాగుపై కాజ్‌వే స్థానంలో హైలెవల్ వంతెన నిర్మించాలని కోరుతున్నాం. గత వర్షాకాలంలో కాజ్‌వే కొట్టుకుపోయింది. మేమే శ్రమదానంతో బాగు చేసుకున్నాం. ఆతర్వాత నిధులు మంజూరైనా పనులు చేపట్టలేదు. వర్షాకాలం నాటికి బ్రిడ్జి నిర్మిస్తే మంచిది.

– సూర్నపాక పాపయ్య, ఎన్జీవోస్ కాలనీ

వెంటనే పనులు ప్రారంభించాలి



ఇప్పటికే ఆలస్యమైనందున త్వరగా బ్రిడ్జి పనులు మొదలుపెట్టి వచ్చే వర్షాకాలం నాటికి పూర్తి చేయాలి. దీంతో మా సమస్య తీరుతుంది. ఏటా వర్షాకాలంలో బ్రిడ్జి లేక ఇక్కట్లు పడుతున్నాము. గత ఏడాది కాజ్‌వే కొట్టుకుపోయి రాకపోకలకు అనేక ఇబ్బందులు పడ్డాం.

– రాంబాబు, ఉపాధ్యాయుడు, ఎన్జీవోస్ కాలనీ

పనులపై దృష్టి సారించాం



ఎన్జీవోస్ కాలనీ చిన్న వాగుపై హైలెవల్ బ్రిడ్జికి రూ.60లక్షల నిధులు ఉన్నాయి. డిజైన్ మార్పునకు అనుమతి రావాలి. ఇప్పటికే ఆలస్యమైనందున త్వరగా పనులు మొదలుపెట్టి పూర్తిచేయించడానికి కృషి చేస్తాం. ఈ విషయమై డీఈ, ఏఈలకు సూచనలు ఇచ్చాం.

– అంకుషావలీ, మున్సిపల్ కమిషనర్

ప్రయాణికులకు అనుకూలమైన సేవలు



బస్సులో ప్రయాణిస్తున్న డీఎం వెంకటేశ్వరరావు

టేకులపల్లి: ప్రైవేట్ వాహనాల కంటే ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణం అత్యంత సురక్షితమైందని, ప్రయాణికులకు అవసరమైన, అనుకూలమైన సేవలు అందిస్తున్నామని కొత్తగూడెం ఆర్టీసీ డీఎం బాణాల వెంకటేశ్వరరావు అన్నారు. ఈ మేరకు గురువారం బస్సు డే కార్యక్రమంలో భాగంగా టేకులపల్లి నుంచి కొత్తగూడెం, అక్కడి నుంచి టేకులపల్లికి ఆర్టీసీ బస్సులో ప్రయాణించారు. ప్రయాణికుల అభిప్రాయాలు సేకరించారు. కండక్టర్, డ్రైవర్ పనితీరుని పరిశీలించారు. ఈపీకే, కేఎంపీఎల్ గురించి డ్రైవర్‌ను అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా టేకులపల్లి పంచాయతీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన బస్‌పాస్ మేళాలో దరఖాస్తు చేసుకున్న 25 మందికి పాస్‌లు అందజేశారు. అనంతరం ‘ప్రజల వద్దకు ఆర్టీసీ’ పేరిట నిర్వహించిన సమావేశంలో డీఎం మాట్లాడారు. సర్పంచ్ బోడ సరిత, పంచాయతీ కార్యదర్శి ఎల్.కిరణ్‌కుమార్, ఆర్టీసీ ఉద్యోగులు ఇసనపల్లి సామ్యూల్, కె.సాయికృష్ణ, డి.ప్రసాద్‌తో పాటు నోముల భానుచందర్ పాల్గొన్నారు.

మతసామరస్యాన్ని దెబ్బతీయొద్దు



మాట్లాడుతున్న క్రిస్టియన్ జేఏసీ నాయకులు

పాల్వంచ: క్రైస్తవుల ప్రార్థనా మందిరాలపై దాడులు చేస్తూ మత సామరస్యాన్ని దెబ్బతీయొద్దని క్రిస్టియన్ ఆల్ డినామినేషన్స్ జేఏసీ నాయకులు ఎం.జాన్ విల్సన్, ఎన్.ప్రేమ్‌దాస్ కోరారు. స్థానిక మెర్సీ సువార్త ప్రార్థనా మందిరంలో గురువారం ఏర్పాటుచేసిన సమావేశంలో వారు మాట్లాడారు. మండలంలోని లక్ష్మీదేవిపల్లిలో నిర్మిస్తున్న చర్చి ప్రాంగణంలో అక్రమంగా వనదేవతల గద్దెలు ఏర్పాటు చేయడం సరికాదన్నారు. ఈ విషయంలో అధికారులు స్పందించి మత సామరస్యాన్ని కాపాడాలని విజ్ఞప్తి చేశారు. జేఏసీ బాధ్యులు ఎస్ఎన్.భూషణం, పి.సూరిబాబు, ఎన్.కాంతారావు, జి.నాగేశ్వరరావు, డి.మోషే, కె.యేసుదాస్, కె.రవి, ఫిన్ని, అబ్రహం పాల్గొన్నారు.

ఉద్యమకారులకు న్యాయం చేయాలి

కొత్తగూడెంఅర్బన్: తెలంగాణ ఉద్యమకారులకు న్యాయం చేయాలని, ఉద్యమకారుల సమితి, 1969 ప్రత్యేక తెలంగాణ సమరయోధుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు వి.శాంతిరామ్ అన్నారు. గురువారం బస్టాండ్ సెంటర్‌లోని అమరవీరుల స్థూపం వద్ద నివాళులర్పించి మాట్లాడారు. ఉద్యమాన్ని అణిచివేసిన వారిని, వ్యతిరేకించిన వారికి సకల మర్యాదలు ప్రభుత్వం చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు చింతలచెర్వు గెర్షోము, వెంకటేశ్వరరావు, మల్లేష్, నాగయ్య, శంకర్, కనకయ్య, రామారావు, మంగపతిరావు, రాజయ్య, హరిగోపాల్, కేశవులు తదితరులు పాల్గొన్నారు.

పోలారంలో విద్యుత్ సబ్‌స్టేషన్ మంజూరు

ఇల్లెందురూరల్: మండలంలోని పోలారం గ్రామంలో విద్యుత్ సబ్‌స్టేషన్ మంజూరైనట్లు ఎమ్మెల్యే బానోత్ హరిప్రియ గురువారం తెలిపారు. రైతుల ఇబ్బందులను గుర్తించి పోలారంలో విద్యుత్ సబ్‌స్టేషన్‌ను మంజూరు చేయించుకున్నామని పేర్కొన్నారు.

అందుబాటులోకి వచ్చిన ఏటీఎం

సాక్షి ఎఫెక్ట్..



చుంచుపల్లి: కొత్తగూడెం ఆర్టీసీ బస్టాండ్‌లోని ఏటీఎం అందుబాటులోకి వచ్చింది. ఈ ఏటీఎం షార్ట్ సర్క్యూట్‌తో దెబ్బతినగా, మరమ్మతులపై అధికారులు దృష్టి సారించలేదు. దీంతో ఈనెల 17న ‘సాక్షి’లో ‘ఏటీఎంకు మోక్షమెన్నడో’ శీర్షిక వచ్చిన కథనానికి అధికారులు స్పందించారు. ఈమేరకు ఏటీఎంకు మరమ్మతులు చేపట్టి గురువారం ప్రారంభించడంతో ప్రయాణికులు హర్షం వ్యక్తం చేశారు.

గ్రంథాలయానికి కూలర్ వితరణ



కూలర్‌తో గ్రంథాలయం అధికారులు

కొత్తగూడెంఅర్బన్: కొత్తగూడెంలోని జిల్లా గ్రంథాలయానికి, రిటైర్డ్ టీచర్ గుమ్మడి జాన్ కూలర్‌ను గురువారం వితరణ చేశారు. ఈ సందర్భంగా జాన్‌ను గ్రంథాలయం అధికారులు, పాఠకులు, అభ్యర్థులు అభినందించారు.

బదిలీ న్యాయమూర్తికి సన్మానం

పాల్వంచ: కొత్తగూడెం జిల్లా నుంచి మహబూబాబాద్ జిల్లా ప్రధాన న్యాయమూర్తిగా బదిలీ అయిన పుసుపులేటి చంద్రశేఖర్ ప్రసాద్‌ను గురువారం నేతాజీ యువజన సంఘం ఆధ్వర్యంలో సన్మానించారు. ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్షుడు ఎస్‌కె.అహ్మద్, జిల్లా ఆర్టీసీ స్టాండింగ్ కౌన్సిల్ మెంబర్ మెండు రాజమల్లు, సయ్యద్ అక్బర్, అబ్దుల్ రజాక్, స్టాలిన్, ప్రభాకర్ రావు, మహేశ్ నాయకులు పాల్గొన్నారు.

ప్రభుత్వ బడులను బలోపేతం చేద్దాం..

ఇల్లెందురూరల్: ప్రస్తుత విద్యాసంవత్సరంలో అనుభవాలను గమనంలోకి తీసుకొని నూతన విద్యాసంవత్సరంలో మరింత మెరుగ్గా పనిచేసేందుకు ప్రధానోపాధ్యాయులు కృషి చేయాలని ఎంఈఓ పిల్లి శ్రీనివాస్ సూచించారు. మండలంలోని రొంపేడు ఆశ్రమ పాఠశాలలో గురువారం విద్యాసంవత్సరం ముగింపును పురస్కరించుకొని ప్రధానోపాధ్యాయుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విద్యార్థుల సంఖ్యను పెంచి, పాఠశాలలను బలోపేతం చేయాలన్నారు. అనంతరం ప్రస్తుత విద్యాసంవత్సరంలో పాఠశాల నుంచి చేపట్టిన కార్యక్రమాలు, మంజూరైన నిధుల వినియోగంపై సమగ్రంగా వివరించారు.

వీఓఏల సమస్యలు పరిష్కరించాలి



పాల్వంచరూరల్: దీక్షలో వీఓఏలు



టేకులపల్లిలో..

పాల్వంచరూరల్: ఐకెపీ వీఓఏలకు కనీస వేతనం రూ.26వేలు చెల్లించి సమస్యలను వెంటనే పరిష్కరించాలని సీఐటీయూ పట్టణ కార్యదర్శి కె.సత్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. స్థానిక తహసీల్ ఎదుట మూడురోజులుగా రిలేనిరహార దీక్షలు చేస్తున్న వీఓఏల దీక్ష శిబిరాన్ని గురువారం ఆమె ప్రారంభించి మాట్లాడారు. వీఓఏల సంఘం అధ్యక్ష, కార్యదర్శులు వి.అనురాధ, ఎన్.రమేష్, రమాదేవి, ఉమా, కృష్ణవేణి, పద్మ, రాజ్యలక్ష్మి, సుజాత, రోజాకుమారి, జయ, సుమలత, మీనా తదితరులు పాల్గొన్నారు.

జూలూరుపాడు: గ్రామదీపికలను సెర్ప్ ఉద్యోగులుగా గుర్తించాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేస్తూ సీఐటీయూ ఆధ్వర్యంలో గురువారం జూలూరుపాడులో గ్రామదీపికలు నిరవధిక సమ్మెలో భాగంగా నిరాహార దీక్ష చేపట్టారు. సమ్మెకు సీపీఎం మండల కార్యదర్శి యాసా నరేష్, ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు గార్లపాటి పవన్‌కుమార్‌లు తమ మద్దతు తెలిపారు. బాపట్ల సత్యావతి, మోదుగు కోటేశ్వరి, ఉమ, నున్నా లక్ష్మీ, మోదుగు మీనా కుమారి, దుర్గారావు, శ్రీను, జ్యోతి, శ్యామల, బేగం, అశోక్, తిరుపతమ్మ పాల్గొన్నారు.

టేకులపల్లి: తెలంగాణ ఐకేపీ వీఓఏ ఉద్యోగుల సంఘం (సీఐటీయూ) ఆధ్వర్యంలో ప్రారంభమైన నిరవధిక సమ్మె మండల కేంద్రంలో రెండో రోజుకు చేరింది. సీఐటీయూ అనుబంధ అంగన్‌వాడీ వర్కర్స్ హెల్పర్స్ యూనియన్ మండల కార్యదర్శి కొండపల్లి శకుంతల దీక్షా శిబిరాన్ని సందర్శించి వీఓఏలకు సంఘీభావం తెలిపారు. మండల కార్యదర్శి మూడ్ చరణ్, మండలాధ్యక్షురాలు చంద్రకళ, గౌసియా, జయ, నాగమణి, స్వప్న, కావేరి, తదితరులు పాల్గొన్నారు.

క్రీడల్లో నైపుణ్యం పెంపొందించుకోవాలి



క్రికెట్ పోటీలను ప్రారంభిస్తున్న కనకయ్య

ఇల్లెందురూరల్: యువత చదువుతోపాటు క్రీడల్లో నైపుణ్యం పెంపొందించుకునేలా వేసవి సెలవులను సద్వినియోగం చేసుకోవాలని జెడ్పీ చైర్మన్ కోరం కనకయ్య సూచించారు. మండలంలోని సుదిమళ్ళ గ్రామపంచాయతీ పరిధి కొత్తూరులో ప్రీమియర్ లీగ్ క్రికెట్ పోటీలను గురువారం ఆయన ప్రారంభించి మాట్లాడారు. పోటీల్లో గెలుపోటములను సమానంగా స్వీకరించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కల్తి పద్మ, ఎంపీపీ చీమల నాగరత్నమ్మతో పాటు మోకాళ్ల వెంకటమ్మ, మండల రాముమహేష్, పూనెం సురేందర్, మడుగు సాంబమూర్తి, జానీపాషా, తాటి బిక్షం, ఐలయ్య, ధనుంజయ్, సిలివేరు రమేష్, బానోత్ శారద, నాగార్జున, ప్రసాద్, రావూరి సతీష్, ప్రసన్న, పండు, సాయి పాల్గొన్నారు.

చీమలపాడు బాధితుడికి పరామర్శ

ఇల్లెందురూరల్: ఇటీవల కారేపల్లి మండలం చీమలపాడులో జరిగిన ఘటనలో గాయపడిన జర్నలిస్ట్ బండి రామారావును గురువారం జెడ్పీ చైర్మన్ కోరం కనకయ్య పరామర్శించారు. ఈసందర్భంగా ఆయన ఆరోగ్య పరిస్థితులు, చికిత్సపై ఆరా తీశారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ మండల రాముమహేష్, భార్గవ్ పాల్గొన్నారు.

ఆయిల్‌పామ్ సాగు లాభదాయకం



సదస్సులో మాట్లాడుతున్న ఏడీఏ కరుణశ్రీ

జూలూరుపాడు: రైతులు ఆయిల్‌పామ్ సాగు చేయడం ద్వారా లాభదాయకంగా ఉంటుందని కొత్తగూడెం ఏడీఏ టి.కరుణశ్రీ అన్నారు. మండలంలోని పడమటనర్సాపురం రైతు వేదికలో గురువారం ఏర్పాటుచేసిన అవగాహన సదస్సులో ఆమె మాట్లాడారు. ఆయిల్‌పామ్ సాగుకు ప్రభుత్వం సబ్సిడీ ఇస్తుందన్నారు. అంతర పంటల ద్వారా అదనపు ఆదాయం పొందొచ్చన్నారు. ఈ సదస్సులో ఏఓ ఎస్.రఘుదీపిక, ఏఈఓలు గోపిక్రిష్ణ, లావణ్య, గౌస్, సర్పంచ్ బానోత్ శాంతిలాల్‌తో పాటు బానోత్ కిషన్, ఎదళ్లపల్లి వీరభద్రం, నాగరాజు, బానోత్ చిన్నా, బోడా భీమారావు రైతులు తదితరులు పాల్గొన్నారు.

మలేరియాను అరికట్టేందుకు జ్వరసర్వే



సర్వే చేస్తున్న వైద్య సిబ్బంది

కొత్తగూడెంరూరల్: లక్ష్మీదేవిపల్లి మండలంలోని రేగళ్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని గ్రామాల్లో జ్వరసర్వేను జిల్లా అదనపు నివారణ అధికారి గొంది వేంకటేశ్వర్లు పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... గ్రామీణ ప్రాంతాలలో మలేరియ వ్యాప్తి అరికట్టేందుకు సర్వే నిర్వహించటం జరుగుతుందన్నారు. సబ్ యూనిట్ ఆఫీసర్లు హరికృష్ణ, కుమారస్వామి, మలేరియా టెక్నికల్ సూపర్‌వైజర్ చైతన్యకుమార్, పాల్గొన్నారు.

కాంగ్రెస్‌ను బలోపేతం చేయాలి



మాట్లాడుతున్న నాయకులు

ఇల్లెందు: త్వరలో ఎన్నికలు రాబోతున్నందున రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి రావడమే లక్ష్యంగా కార్యకర్తలు, నాయకులు కలిసికట్టుగా పనిచేయాలని, పార్టీని బలోపేతం చేయాలని కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ ఆవుల రాజిరెడ్డి, డీసీసీ అధ్యక్షుడు పొదెం వీరయ్యలు కోరారు. గురువారం డీసీసీ కార్యాలయంలో రాజిరెడ్డిని కలిసి ఇల్లెందు నియోజకవర్గంలో కాంగ్రెస్ స్థితిగతులు చర్చించారు. అనంతరం సమావేశంలో ముఖ్య నాయకులకు సలహాలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు డానియేల్, సైదులు, జలీల్, దేవా, మోహన్, సీతారాంరెడ్డి, ధర్మా తదితరులు పాల్గొన్నారు.

పని ప్రదేశంలో నీడ, నీటి సౌకర్యం కల్పించాలి

పాల్వంచరూరల్: మండల పరిధి సంగం గ్రామంలో గురువారం సీపీఐ ఎంఎల్ (ప్రజాపంథా) పార్టీ ఆధ్వర్యంలో చిన్నారి అధ్యక్షతన జనరల్‌బాడీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా నాయకులు నిమ్మల రాంబాబు పాల్గొని మాట్లాడారు. ఉపాధి పనిచేస్తున్న కూలీలకు పనిప్రదేశంలో మండుతున్న ఎండలకు టెంట్లువేసి నీడ సౌకర్యం కల్పించాలని, తాగునీటి, మెడికల్ కిట్ అందుబాటులో ఉంచాలన్నారు. వెంకన్న, సత్యం,రాంబాబు, శ్రీను, కోటేశ్వరరావు, లక్ష్మి, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

బీమా సదుపాయాలను సద్వినియోగం చేసుకోవాలి

టేకులపల్లి: బీమా సదుపాయాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఏపీజీవీబీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా రీజనల్ మేనేజర్ ఎం.ఉదయ్ అన్నారు. ఈ మేరకు గురువారం బొమ్మనపల్లిలోని ఖాతాదారుల సమావేశంలో ఆయన అవగాహన కల్పించారు. ఇటీవల మృతి చెందిన నల్లమాసు తేజం కుటుంబ సభ్యులకు రూ.20 లక్షల బీమా చెక్కును అందజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ లావుడ్యా శంకర్, ఫీల్డ్ ఆఫీసర్ గౌతం, జి.సునీల్‌కుమార్, తదితరులు పాల్గొన్నారు.

సరుకుల పంపిణీ

ఇల్లెందు: పట్టణంలోని ఆర్‌అండ్‌ఆర్ కాలనీకి చెందిన శివశక్తి దండు సారయ్య(సారిక) ఆధ్వర్యంలో గురువారం ఆర్‌అండ్‌ఆర్ కాలనీలో పేద ముస్లిం మైనార్టీ మహిళలకు రంజాన్ పండుగ సరుకుల కిట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఈసం నాగమణి, సుజాత, పవన్, షాహీన్, పవన్, చోటు, సాయి, సాహెల్, సతీష్, ప్రవీణ్, సమీర్, వెంకటేష్ పాల్గొన్నారు.

24న నిరసన ర్యాలీ

టేకులపల్లి: ఈనెల 24న ఖమ్మంలో కాంగ్రెస్ ఆధ్వర్యంలో తలపెట్టిన నిరుద్యోగుల నిరసన ర్యాలీకి ఇల్లెందు నియోజకవర్గం నుంచి అధిక సంఖ్యలో నిరుద్యోగులు తరలిరావాలని కాంగ్రెస్ జిల్లా నేత లక్కినేని సురేందర్‌రావు గురువారం ఒక ప్రకటనలో పిలుపునిచ్చారు. నిరుద్యోగులను బీఆర్ఎస్ నిత్యం మోసం చేస్తూనే ఉందని, పోరాటాల ద్వారా సమస్యలు పరిష్కరించుకుందామని తెలిపారు.

అర్హులందరికీ ఇళ్లు, పెన్షన్లు ఇవ్వాలి



ఇల్లెందురూరల్: తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేస్తున్న ప్రజాపంథా నాయకులు



జూలూరుపాడు: తహసీల్ ఎదుట ధర్నా నిర్వహిస్తున్న నాయకులు

ఇల్లెందురూరల్: అర్హులైన పేదలందరికీ డబుల్ బెడ్ రూం ఇళ్లు, ఆసరా పింఛన్లు, రేషన్‌కార్డులు మంజూరు చేయాలని కోరుతూ తహసీల్దార్ కృష్ణవేణికి ప్రజాపంథా నాయకులు గురువారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ప్రజాపంథా డివిజన్ కార్యదర్శి నాయిని రాజు మాట్లాడగా నాయకులు పూనెం కుమార్, బుర్ర వెంకన్న, అజయ్, శ్రీ రాం కోటయ్య, కోటేష్, దేవా, శంకర్, సమ్మయ్య, శాంతారావు, కోటయ్య తదితరులు పాల్గొన్నారు.

జూలూరుపాడు: రేషన్ దుకాణాల్లో 14 రకాల సరుకులు పంపిణీ చేయాలని డిమాండ్ చేస్తూ సీపీఐ(ఎంఎల్) ప్రజాపంథా పార్టీ ఆధ్వర్యంలో గురువారం స్థానిక తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించి తహసీల్దార్ శారదకు వినతిపత్రం అందజేశారు.. పార్టీ మండల కార్యదర్శి బానోత్ ధర్మా మాట్లాడగా నాయకులు లింగాల వీరభద్రం, కృష్ణయ్య, కంగాల వెంకటమ్మ, వసంత, కల్తి అనసూర్య, బానోత్ వీరు, తోటకూరి నరేష్, రాజశేఖర్, తెల్లం రాజేష్, తదితరులు పాల్గొన్నారు.



టేకులపల్లిలో..

టేకులపల్లి: అర్హులైన నిరుపేదల ఇంటి నిర్మాణానికి రూ.10 లక్షలు ఇవ్వాలని, స్థలం లేని వారికి స్థలం ఇవ్వాలని, ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా 12 రకాల నిత్యావసర సరుకులు ఇవ్వాలని సీపీఐ(ఎంఎల్) ప్రజాపంథా మండల కార్యదర్శి ధర్మపురి వీరబ్రహ్మచారి, ఐఎఫ్‌టీయూ జిల్లా కార్యదర్శి దుబాకుల ప్రసాద్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈమేరకు తహసీల్దార్ అఫ్జల్ పాషాకు వినతి పత్రం అందజేశారు. జర్పుల సుందర్, భూక్య పంతులు, సింగనబోయిన నాగరాజు, బోడ మంగ్య పాల్గొన్నారు.